## భూ భారతి చరిత్రాత్మక చట్టం

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: భూ భారతి చారిత్రాత్మక చట్టమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం స్టేషన్‌ఘనపూర్ మండలంలోని రైతువేదికలో ఏర్పాటుచేసిన భూ భారతి చట్టంపైన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ హాజరయ్యారు. ముందుగా భూ భారతి చట్టంలోని ప్రభుత్వ మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడానికి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందిస్తుందన్నారు. ధరణి కంటే అత్యుత్తమ పోర్టల్ భూ భారతి అన్నారు. భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందన్నారు. పహానీలను ఆన్‌లైన్‌లోనే గాక, ఆఫ్‌లైన్‌లో కూడా భద్రపరుచడం జరుగుతుందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, మండల తహసీల్దార్, ఎంపిడిఒ, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 20 ఏప్రిల్, 2025 | పేజీలు : 08


### రైతులకు భూములపై భరోసా కల్పించడమే
# ప్రభుత్వ ధ్యేయం
### కలెక్టర్ రాహుల్ శర్మ




ప్రజాపక్షం/కాటారం:భూ సమస్యల సత్వర పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి 2025 చట్టం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని సెక్షన్లు వాటి వివరాలపై అవగాహన కల్పించారు.భూభారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని అన్నారు.భూసమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం భూ సమస్యలకు సాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటీతో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్ట చట్టాన్ని రూపొందించిందని అన్నారు.ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని భూ భారతి ద్వారా అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందని అన్నారు.భూసమస్యల పై రైతులు మీ సేవాలో దరఖాస్తు చేసుకోవచ్చని నిర్దేశించిన సమయంలో దరఖాస్తుల పరిశీలను అవకావం ఉంటుందని అన్నారు.భూ భారతితో తహసీల్దార్,ఆర్డిఓ,కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్‌కు వెళ్లడానికి అవకాశం కల్పించారని అన్నారు.ప్రతీ ఏడాది భూ భారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను నవీకరిస్తారని అన్నారు.రైతులకు భూ భారతి పోర్టల్ రికార్డుల ద్వారా బ్యాంకర్లు రుణాలు ఇస్తారని అన్నారు.రిజిస్ట్రేషన్,మ్యూటేషన్,సాదాబై నామాకు సంబందించిన వివరాలు అన్నింటిని రైతులు పంచుకోవచ్చని భూ భారతి చట్టంపై రైతులు అవగామన కల్గి ఉండాలని అన్నారు.ఈ చట్టంతో భూములకు హక్కులు,పట్టాదారులు పాసు పుస్తకాలు అందజేస్తామని భూమి వివరాలను కూడామ్యాప్‌లో పొందుపరుస్తారని అన్నారు. భూములకు సంబందించి ధరణి నుండి నూతన భూ భారతి పోర్టల్‌కు మారుతున్నందున రెవెన్యూ అధికారులు సమగ్రమైన,స్పష్టమైన అవగామన కలిగి ఉండాలని ఎలాంటి లోటుపాట్లు తరువాయి 2లో



### సామాన్య ప్రజలకు అందుబాటులో
## భూ భారతి ఆర్ఓఆర్ చట్టం
### మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: సామాన్య ప్రజలకు అందుబాటులో భూ భారతి నూతన ఆర్ఓఆర్చట్టం అమలులోకి వచ్చిందని, రైతులు ప్రతి ఒక్కరూ భూ భారతిచట్టంపై అవగాహన పెంచుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం25 అవగాహనా సదస్సు శనివారం జిల్లాలోని చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామ రైతు వేదికలో జరిగింది. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె.వీరబ్రహ్మచారి, ఆర్‌డిఓ గణేష్, తహసీల్దారు మహబూబ్ అలీ హాజరై తెలంగాణ గీతం ఆలపించి పిపిటి చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ ఓఆర్ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో భూ భారతి సేవలు అందించాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం25 ప్రవేశపెట్టిందని, ప్రజల సౌకర్యార్థం అనేక మార్పులు,చేర్పులు చిన్నచిన్న పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యను గుర్తించి సంబంధిత తహసీల్దారు,ఆర్‌డిఓ, అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ, కలెక్టర్ కమీషనర్ తదితరస్థాయిల్లో సమయానుకూలంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టంపై ప్రతి ఒక్కరైతు వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి మాట్లాడుతూ ఉదాహరణకు గత ధరణి కాలంలో చిన్న సమస్య పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు ఏర్పడేవని, కోర్టు వరకూ వెళ్ళి వారి ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు తరువాయి 2లో



## రజతోత్సవ సభలో సకల వసతులు
### శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు

ప్రజాపక్షం/ఎల్కతుర్తి: బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కోరారు.ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద భారీ బహిరంగ సభ పనులను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు, రవిచంద్ర, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు, బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ శాసనసభ్యులు వోడితెల సతీష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాదిమంది రాబోవు ఈ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు బోగస్ హామిలుగా మారిపోయాయని అన్నారు. రోజురోజుకు ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం, నమ్మకం పోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకంగా ఉన్న ప్రజలు సభకు భారీ గా హాజరై సక్సెస్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే మాకు తరువాయి 2లో

### నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్
# దరఖాస్తుల పరిష్కారం

- భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి
- సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు
- భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ రాహుల్ రాజ్

2 లో



# నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శనివారం శివంపేట మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ నగేష్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి,తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్తోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి, తహశీల్దార్ కమలాద్రి, ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా, ఏఓ లావణ్య, స్థానిక నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా, మాధవరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, లక్ష్మి కాంతరావు, వారాల గణేశ్ తదితరులు ఉన్నారు.

# రైతులకు భూములపై భరోసా కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నా పరిశ్కరించడనికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు.పైలెట్ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాలలను ఎంపిక చేసారని వచ్చే నెలలో జిల్లా లోని ఒక మండలాన్ని ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు సూచనలను స్వీకరిస్తారని అన్నారు.రాబోవు రోజుల్లో భూ భారతి చట్టంపై అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు.భూ వివాదాల పరిశ్కారానికి భూ భారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని రైతులు అవగాహన కలిగి ఉండాని ఏదైనా సహాయతకు తహాసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్పడెస్కను సంప్రదించాలని సూచించారు.గతంలో ధరణిలో రికర్డుల నిర్వహణ లేదని ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని భూమి కలిగిన ప్రతీ రైతులకు ఆధార్ కార్డు లాగే భూదార్ కార్డు జారీ చేస్తామని అన్నారు. గతంలో ఏదైనా సమస్యల సరిశ్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్,తహాసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓబాబు,నాయబ తహాసీల్దార్ రామ్మోహన్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు అందుబాటులో భూ భారతి ఆర్ఓఆర్ చట్టం

(మొదటి పేజీ తరువాయి)

నడుచుకునేవారని, ఇప్పుడు నాథన్‌చట్టం ద్వారా సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని తెలిపారు. చట్టం వివరాలను ఆర్డిఓ గణేష్ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అర్థమయ్యే రీతిలో చెప్పారు. గ్రామంలోని రైతులు జయ్యారం కృష్ణారెడ్డి, గునిగంటి కమలాకర్, వెంకన్న, చట్టంలోని కొన్ని విషయాలపై వివరాలు కోరగాకలెక్టర్, అదనపు కలెక్టర్ వారి సందేహాలకు సమాధానాలు, పరిష్కార మార్గాలు వివరించారు. అనంతరం చిన్నగూడూరు మండల కేంద్రంఓని పర్వతగిరి గ్రామం సోమ్లతండాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిని కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## పోస్టర్ ఆవిష్కరించిన జెఎసి, అధికారులు, మహిళలు




**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** జెఏసి, మహిళ సంఘాల అధ్వర్యంలో చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని మహిళ మండల సమాఖ్య భవనంలో 'డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర' పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజవర్గంలోని ఏడు మండలాలలో యాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈనెల 21న భీమదేవరపల్లి మండలంలోని మాణిక్యాపూర్ గ్రామంలో యాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంఎల్‌సి కోదండ రామ్ హాజరవుతారని తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు యాత్రలో పాల్గొని అవగాహన కల్పించాలని కోరారు. మండల అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలో తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జెఏసి ఛైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, మండల జెఏసి ఛైర్మన్ ద్యాగల సారయ్య, తహసీల్ధార్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సాయిబాబు, ఎంఇఓ సునీత, ఎంపిడిఓ వీరేశం, ఎపిఓ దేవానంద్, డాక్టర్ సుధాకర్, పోరుయాత్ర కోఆర్డినేటర్ చెప్యాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి, గాండ్ల పద్మ, ఎండి షబానా, మేరల వీరన్న, లక్ష్మణ్, దండు లక్ష్మి , రజిత, ఎర్ర కార్తీక్, వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** హైదరాబాద్‌లో ఈ నెల 21 న జరిగే తెలంగాణ ఉద్యమకారుల,కళాకారుల ప్లీనరీని జయప్రదం చేయాలని యూటిఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ అయూబొద్దీన్ శనివారం పిలుపునిచ్చారు.యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి ఆదేశాల మేరకు ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలి రావాలని తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను సాధించుకునేలా నిర్వహిస్తున్న ప్లీనరీని ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీల ప్రకారం 250 గజాల భూమి,ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు,25 వేలు పెన్షన్,గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.

తమ డిమాండ్లను సాధించుకోవడానికి ఉద్యమకారులు ఐకమత్యంతో కదలి రావాలని కోరారు.

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ఏర్పాట్లు

## విసి ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్, సీతక్క



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** మంత్రులు ఉత్తమ్ కుమార్ సీతక్క వీసీ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కన్వెరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి మంత్రులతో మాట్లాడుతూ లక్ష్యానికి అనుగుణంగా దాన్యం సేకరణ ఏర్పాట్లు జరగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా దాన్యం సేకరణ ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. యాసంగి దాన్యం కొనుగోళ్లు తాగునీటి సరపరా రాష్ట్ర పౌర సరపరాపై పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి సంబందిత శాఖల మంత్రులు ఉత్తమ్ రెడ్డి, సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో దాన్యం కొనుగోళ్ల ఏర్పాట్ల గురించి కలెక్టర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తెచ్చారు. జిల్లాలో మొత్తం 218 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో ఐకెపి 107 పిఏసిఎస్ 88 డిసిఎంఎస్ , 21 టిపిఓ 02 కేంద్రాలో ప్రస్తుత సీజన్‌లో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 95,687 ఎకరాలలో రైతులు వరి దాన్యం పంట పండిచారని ఇందులో దొడ్డు రకం 88,033 ఎకరాలలో ,సన్న రకం దాన్యం 7684 ఎకరాలలో పండించారని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో వరి దాన్యం దిగుబడి అంచనా 2,07,456, మెట్రిక్ టన్నులు (దొడు రకం దాన్యం 1,93,677 మెట్రిక్ టన్నులు సన్నదాన్యం 13,779 మెట్రిక్ టన్నులు, 1,52,000 ఎంటీఎస్ దొడ్డు దాన్యం , 2000 ఎంటీఎస్ సన్న దాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా కొనుగోలు చేయచ్చునని అంచనా వివరాలు వివరించారు. ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌మాట్లాడుతూ ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి దాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54,89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా 137.10 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 9329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల దాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని దాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించార. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఎ ఒక్క నివాస ప్రాంతంలోనే దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరపరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్, రాజేశ్వర్, ఆర్డిఓ పాండు , జిల్లా వ్యవసాయ అధికారి శివ కుమార్ పుల్కల్ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభలో సకల వసతులు

(మొదటి పేజీ తరువాయి)

న్యాయం జరుగుతది అని ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభ కు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సభకు సంబంధించి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ సభా పనులు వేగంగా జరుగుతున్నాయని, సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చేస్తున్నాము అని తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్, గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్, యేల్తూరి స్వామి, తంగేడ నగేష్, పో రెడ్డి రవీందర్ రెడ్డి, కడారి రాజు, గోల్లే మహేందర్, గుండేటి సతీష్ నేత, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, జూపాక జడ్సన్, సాతూరి శంకర్, మదార్, ఈర కమలాకర్, వేముల సమ్మయ్య, మదన్ మోహన్ రావు, వేముల శ్రీనివాస్, కోరే రాజ్ కుమార్, బాబురావు నవీన్ రావ్, వంగ సతీష్, డుకిరే రాజేశ్వర్ రావు శివాజీ, సతీష్, రాజేశ్వరరావు, శ్రీకాంత్ యాదవ్, చిట్టి గౌడ్, ఉట్కూరి కార్తీక్, భగవాన్ గౌడ్, మహిళా నాయకులు రామ, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపడి పాడి ఆవు మృతి



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రానికి చెందిన బొమ్మెరబోయిన మల్లేష్ కు సంబందించిన పాడి ఆవు శనివారం కురిసిన అకాల వర్షానికి పిడుగుపడి తన వ్యవసాయ పొలం వద్ద చనిపోయింది దీనివిలువ దాదాపుగా రూ,65 వేల ఉంటుందని పాలసేకరణతోనే కుటుంబపోషన గడిచేదని తెలుపుతూ ప్రభుత్వం నన్ను నాకుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొవాలని కోరుతున్నాడు.

# సంపన్నులు తినే సన్న బియ్యం పేదలకు అందిస్తున్న ప్రభుత్వం

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**ప్రజాపక్షం/దుగ్గొండి:** సంపన్నులు తినే సన్న బియ్యం పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసినట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. దుగ్గొండి మండలం ముద్దునూరు గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో ముద్దునూరు గ్రామానికి చెందిన చింత సురేష్ ఇంద్ర ఇంట్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ పోరిక బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ సత్యశారద, ఆర్డీవో పోలం ఉమారాణి, కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రామస్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని, పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథాక ప్రధాన ఉద్దేశమన్నారు. సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ.. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంతకుముందు కిరాణ దుకాణాల్లో సన్న బియ్యం కొనుగోలు చేశారని, ఇప్పుడు ఖరీదు చేసే అసవరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావి ఎదుట షార్ట్ సర్క్యూట్



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఈదురు గాలుల బీభత్సం వ్యవసాయ బావివద్ద కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో లక్షల్లో పంట, మోటారు, ఇతర సామాగ్రి కాలిబూడిదైంది. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన వడ్డెపల్లి వెంకటస్వామి వ్యవసాయ క్షేత్రంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కోసి పొలంలోనే ఆరబోసిన వరిపంట కాలిపోగా బోరుపైపులు, ఇరవైకి పైగా మామిడి చెట్లకు నష్టం జరిగింది. లక్షల్లో పెట్టుబడి పెట్టి పంట పండిస్తే అగ్నికి ఆహుతి కావడంతో రైతు ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు. నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ప్రజాఫ్రంట్ జిల్లా మహాసభలు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** నేడు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 4వ వరంగల్ ఉమ్మడి జిల్లా మహాసభలకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కో కన్వీనర్ గొల్లూరి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేడ్కర్ సెంటర్‌లో మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా మహాసభలకు బుద్ధిజీవులు, మేధావులు, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిందాల అంజన్న, రాష్ట్ర రైతాంగ సమితి సమితి సహాయ కార్యదర్శి కొత్తూరి ఇంద్రసేన, డప్పు కళకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెట్టెం కుమారస్వామి, తాళ్లపెల్లి జగన్, కరీంనగర్ జిల్లా పౌరహక్కుల సంఘం కార్యదర్శి గడ్డం సంజీవ్, రైతు నాయకులు తొగరి ఐలయ్య, సన్నపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఓపెన్ ఇంటర్, ఎస్ఎస్‌సి పరీక్షలు

## జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ఆదివారం నుండి ప్రారంభమయ్యే ఓపెన్ ఇంటర్, ఎస్ఎస్‌సిపరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి ఆదేశించారు. 20వ తేదీ నుండి 26వరకూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి(టాస్) ఇంటర్, పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని, ఇంటర్ పరీక్షలు మహబూబాబాద్ జెడ్‌పిహెచ్‌ఎస్ బాలికల పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ అనంతారం, తొర్రూర్ ప్రభుత్వం జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్నట్లు డిఇఓ తెలిపారు. ఎస్ఎస్‌సి పరీక్షలు మహబూబాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జమాండ్లపలి జెడ్‌పిహెచ్‌ఎస్,తొర్రూర్ జెడ్‌పిహెచ్‌ఎస్ పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ పరీక్షలకు మొత్తం 708మంది విద్యార్థులు, పదవ తరగతి పరీక్షలకు 485మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

ఈ పరీక్షలకు ఆరు సెంటర్లలో ఆరుగురు సిఎస్‌లను, డిఓలు, సిట్టింగ్ స్క్వాడ్, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విధులు నిర్వహిస్తారని అన్నిసెంటర్లలో 144సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు కానీ విధులు నిర్వహించే అధికారులుకానీ ఎట్టి పరిస్థితుల్లో సెల్‌ఫోన్లు తీసుకురావద్దని అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని, పరీక్షకు ఒక గంట ముందే విద్యార్థులు పరీక్షా సెంటర్లకుచేరుకోవాలని, ఇతర వివరాలకు ఎసిజిఇ మందుల శ్రీరాములును సంప్రదించాల్సిందిగా డిఇఓ తెలిపారు.

# జాబ్‌మేళాను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఈనెల 21న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళా కార్యక్రమానికి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ యువజన మండల అధ్యక్షులు నవీన్ నాయక్ తెలిపారు. కావున నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు కృష్ణ, కిరణ్, సామ్రాట్, అరుణ్, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని నాయకుడు ఎంఎల్ఎ కడియం శ్రీహరి



**ప్రజాపక్షం / వేలేరు** :స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి అహర్నిషలు కృషిచేయడమేకాకుండా వేలేరు మండలంపై ప్రత్యేక మమకారంతో అనేక రకాల అభివృద్ధి పనులు చేస్తున్న మానాయకుడు మచ్చలేని నాయకుడని వేలేరు మండల కాంగ్రేస్ పార్టీనాయకులు విజయపురి మల్లికార్జున్,ఎండి సద్దాంహుస్సేన్,బిల్ల యాదగిరి,జోడుముంతల సంపత్ అన్నారు.శనివారం వేలేరు మండలకేంద్రంలోని రెడ్డి సంక్షేమభవన్‌లో కాంగ్రేస్‌పార్టీ వేలేరు మండలఅధ్యక్షుడు కత్తి సంపత్ ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.కొంతమంది వేలేరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పసలేని మాటలు మాట్లాడుతూ ఎంఎల్ఏ కడియం శ్రీహరిని విమర్శించడం తగదని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మీనాయకులు అనేరకాల అక్రమదందాలు(క్రషర్ల వద్ద, కాంట్రాక్టర్ల వద్ద డబ్బులు వసూలు) చేసి అవినీతి అక్రమాలకు పాల్పడడమేకాకుండా ధళిత బంధు పేరుతో ధళితుల వద్ద ఒక్కొక్కరి నుండి రెండు లక్షల రూపాయలవరకు వసూల్లకు పాల్పడిన మీరుఅవినీతి పరులు మానాయకుడు కడియం శ్రీహరి గూర్చి మాట్లాడే అర్హత లేదని ఎద్దేవ చేశారు.ఇనుపరాతి గుట్టలలో ఎవరు అక్రమంగా భూములు ఆక్రమించుకున్నారో బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చినా రావడంలేదు వేలేరు మండలఅభివృద్ధికోసం వచ్చి కలిసి పనిచేయండి పసలేని,విలువలేని మాటలు మాట్లాడితే ప్రజలే తగినబిద్ది చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కారం శ్రీనివాస్‌రెడ్డి, గుజ్జుల రాంగోపాల్‌రెడ్డి, కూంద్రు దేవిరెడ్డి,అక్కల శంకర్, కూరపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయాభివృద్ధికి విరాళాలు



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండల రాజుపేట గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయ పునర్: నిర్మాణం కొరకు గంపోనిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ కొలగట్ల నరేష్ రెడ్డి వారి నాన్న పేరు మీద ఒక లక్ష పదివేల నూట పదహారు రూపాయల చెక్కును అదే విధంగా రాజుపేట గ్రామానికి చెందిన కేతిని సూరి బాబు 50,000 రూపాయలు చెక్కును ఆలయ కమిటీ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లిపల్లి శివయ్య, మద్దిపాటి చిన్న, తుమ్మల ముఖర్జీ, నరేందర్ రెడ్డి, బోనుగు హనుమంతరావు, తుమ్మూరు రాంరెడ్డి, సద్గురు పోలిన హరిబాబు, గంటా రామారావు, బండ్ల చిన్నబాబు, కర్రీ నాగేంద్రబాబు, చదలవాడ సాంబాశివరావు, బాబురావు, వెంగల బుచ్చిరెడ్డి, మహేష్, పిండిగా నాగరాజు, దుర్గ పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ అత్యంత సురక్షితమైంది

### ఎజిఎం దయాకర్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ అత్యంత సురక్షితమైందని ఏజీఎం దయాకర్ అన్నారు. ఏప్రిల్ నెల్ వినియోగదారుల సర్వీస్ మంత్‌లో భాగంగా శనివారం జిల్లా పరిధిలోని వినియోగదారులకు, జనగామ బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్చేంజ్ ఆవరణలో వినియోగదారుల సర్వీస్ క్యాంప్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రూ.2360 కే 6నెలల ఇంటర్నెట్, ఉచిత ల్యాండ్‌లైన్ సర్వీస్ ఇస్తున్నామని, ప్రతి టవర్‌ని ఇపుడే 4జీలో అప్‌గ్రేడ్ చేశామన్నారు. మీ ఆన్‌లైన్ లావాదేవీలకు, డేటా సెక్యూరిటీ చాలా పటిష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎలేందర్, రామచందర్, ఫ్రాంచైజీ సిబ్బంది శరత్, రమేష్, శ్రీనివాస్, కిరణ్, ఉప్పలయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈదమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలోని లొడంగి కు టుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్మించిన ఈదమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. టీసీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రా పాక సత్యనారాయణ, నాయకులు రాజేష్, వెంకన్న, నాగరాజుతదితరులున్నారు.

## గర్భిణుకు పౌష్టికాహారం తప్పనిసరి : సిడిపిఒ



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం తప్పనిసరి అవసరమని సీడీపీవో సత్యవతి అన్నారు. శనివారం మండలంలోని కామారెడ్డిగూడెం, సీతారాంపురం గ్రామాలలోని పంచాయితి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో లభించే పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజను కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి:** ఆకాల వర్షంతో చేతికొచ్చిన పంటలు నేలపాల కావటంతో అన్నదాత ఆందోళనలో ఉన్నారని, తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం సిద్దిపేట నియోజకవర్గంలో చింతమడకలో ఐకెపి సెంటర్‌ను పరిశీలించారు. సివిల్ సప్లయ్, రెవెన్యూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరగా ధాన్యం కొనుగోల్లు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లర్స్‌కు కేటాయించాలన్నారు. వర్షంలో తడిసిన ధాన్యాన్ని సెంటర్ వద్దనే పెట్టుకొని రైతులను తిప్పలు పెట్టవద్దన్నారు. ప్రతి గింజనుకొనుగోలు చేయాలని, రైతులను ఏలాంటి ఇబ్బందులు పెట్టవద్దన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు ఏర్పాటు చేయాలని, ధాన్యం తడవకుండ చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో 8 గ్రామాల్లో ధాన్యం తడిచి రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, ఆదైర్య పదవద్దని, ప్రతి గింజను కొనుగోలు చేయాలని, తడిచిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

*** చిన్నారిని ఓదార్చిన మాజీ మంత్రి హరీష్‌రావు**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో మెట్రోగార్డెన్‌లో జరిగిన విద్యార్థుల కోసం భద్రంగా ఉండాలి, భవిష్యత్తులో ఎదగాలి అవగాహన కార్యక్రమంలో ఓ చిన్నారి ఆవేదన అందరికి కంటతడిపెట్టించింది. తన తండ్రి చిన్ననాటే మృతిచెందాడని,.తన బాధ్యతలన్ని తల్లి చూసుకుంటుందని, చిన్నారి సాత్విక ఆవేదన సమావేశంలో ఉన్న ప్రతి ఒక్కరిని కదిలించింది. అక్కడే ఉన్న మాజీ మంత్రి హరీష్‌రావు చిన్నారి సాత్వికను అక్కన చేర్చుకొని ఓదార్చటంతో పాటు కంటతడిపెట్టారు. చిన్నారని అవేదనకు లోనుకావద్దని, తాను అన్ని విదాల ఆదుకుంటానని సాత్వికకు హరీష్‌రావు భరోసా నిచ్చారు. కార్యక్రమం పూర్తయ్యేవరకు సాత్వికను పక్కనే కూర్చోపెట్టుకొని ఏంతో మనోదైర్యాన్ని కల్పించారు.

*** పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్‌రావు**



సిద్దిపేట మండలం రాఘవాపూర్ జరిగిన పెద్దతమ్మతల్లి ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీష్‌రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. పెద్దమ్మ తల్లి అనుగ్రహం అందరిపై ఉండాలన్నారు. కాంగ్రెస్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు.మహలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ఇస్తానని చెప్పి డోకా చేసిందన్నారు. పెళ్లి అయి పిల్లలు పుట్టినంత కూడ కల్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కెసిఆర్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారన్నారు.

## బానిస బతుకులను విముక్తి చెసిన మహనీయులు




**ప్రజాపక్షం/నిజాంపేట్:** బుద్దుడు,అశోకుడు, మహాత్మ జ్యోతి రావు పూలే, అంబేద్కర్ జగ్జీవన్ రామ్, తదితర మహనీయులు దళిత బహుజనుల బానిస బతుకులకు విముక్తి కల్పించారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. శనివారం నిజాంపేట మండల కేంద్రంలోని వంజర సంఘం లో మహనీయులు జయంతోత్సవ సభ ను దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మహనీయుల త్యాగల వల్ల నే దళిత బహుజనుల బతుకు లలో వెలుగులు నింపారన్నారు. మహనీయులు పోరాటం చేయకపోతే మనకు హక్కులు అమలులోకి వచ్చేవి కావన్నారు. మహనీయుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ సమాజ మార్పు కొసం పని చెయాలన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలన్నారు.ఉన్నత చదువులు చదువుకునె విధంగా ప్రొత్సాహించాలని ప్రభుత్వం అమలు చెస్తున్న అంబేద్కర్ విద్యానిధి, బెస్ట్ అవలెబుల్ తదిత పధకాలను సద్వినియోగం చెసుకొవాలన్నారు. ఈ సభలో భారత రాజ్యాంగ పిఠిక ను ప్రతిజ్ణ చేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్, యం.అర్పిఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గురుగుల శ్రీనివాస్, మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు ఎల్లం లద్ద రాజగొపాల్, వార్డన్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ కొమ్మాట బాబు, డిబిఎఫ్ చంద్రం, జనగామస్వామి, బ్యాగారీ రాజు, కొమ్మాటరామ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంటలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రమ్యశ్రీ, ఎస్సై రాజేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శనివారం రోజున రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్, దాతల సహకారంతో మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత వాసులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో సుమారు 270 పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే ఈ వైద్య శిబిరానికి దాతల సహకారం ఎంతో విలువైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి నక్కా బిక్షపతి, కార్యదర్శి కవిత, రెడ్ క్రాస్, లైన్స్ క్లబ్ సభ్యులు దామోదర్ రావు, తిరుపతి జిపి స్వామి, శివకుమార్, దాతలు మహేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, హరికృష్ణ, రవి, కిరణ్, వైద్యులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన గజ్వేల్ శ్రీలక్ష్మి వెంకటేశ్వర క్షేత్రం



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ పట్టణం లోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర క్షేత్రం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ సందర్భంగా శనివారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ కలియుగ వైకుంఠ వాసుడు శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో విలసిల్లుతున్నట్లు స్పష్టం చేశారు. భక్తుల ఇలవేల్పుగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విలసిల్లిన స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి ఐదు రోజుల పాటు జరగనున్నట్లు స్పష్టం చేశారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక, సాహిత్య, ప్రవచన కార్యక్రమాలు జరగనుండగా, భక్తులు విశేష సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా ఆలయ అభివృద్ధికి దాతల ప్రోత్సాహం ఎంతో ఉండగా, బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతినిత్యం మహా ప్రసాదం అందజేయబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారాం, లక్ష్మణ్, ఎడెల్లి శ్రీనివాస్, అత్తెల్లి కిషన్, రాజాగౌడ్, తిరుపతి రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, నాగరాజు నేత, నిమ్మ రమేష్, నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్న ఎస్ఐ



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** కూచారంలో పేకాటలు ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి పేకాట స్థావరాలపై దాడి చేశారు. తూప్రాన్ సిఐ రంగా కృష్ణ నేతృత్వంలో మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలోని వింటర్ గ్రీన్ ఫామ్ హౌస్ లో ఎస్ఐ సుభాష్ గౌడ్ పోలీసు బృందంతో కలిసి సోదాలు నిర్వహించారు. పేకాటలు ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి పేక ముక్కలు, 8 సెల్ ఫోన్స్, 11580 రూపాయలతోపాటు 3 కార్లను సీజ్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మనోహరాబాద్ మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఏసు ప్రభువు పుట్టుక ప్రపంచ శాంతికి దోహదం



**ప్రజాపక్షం/గజ్వేల్:** మానవాళి మనుగడకు ఏసు క్రీస్తు బోధనలు స్ఫూర్తిగా నిలుస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గజ్వేల్ ఇందిరా పార్కు చౌరస్తా నుండి ప్రజ్ఞాపూర్ వరకు ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏసుక్రీస్తు పుట్టుక లక్ష్యం మానవుడిని పాపాల నుండి విముక్తి చేయడం, సర్వ మానవుల పాపాలను తనపై వేసుకొని సిలువతో మృతి చెంది ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. ఏసుక్రీస్తులోని సేవా భావం, నిష్కల్మషత్వం, త్యాగనిరతి, ప్రేమానురాగం, క్షమించే తత్వం మానవాళికి మార్గదర్శకంగా నిలిచినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా ఏసుక్రీస్తు విశ్వవ్యాప్తం పొంది, సార్వభౌమత్వ స్థానం పొందినట్లు చెప్పారు. అయితే సృష్టికి మూలమైన ఏసు ప్రభువు తన పునరుత్థానం ద్వారా కొత్త సృష్టికి మూలంగా నిలిచినట్లు స్పష్టం చేశారు. కాగా పాప ప్రక్షాళన కోసం దేవుని బిడ్డగా జన్మించిన ప్రభువు తన జీవితాన్ని త్యాగం చేయగా, ఏసుక్రీస్తు జన్మించిన బెత్లెహేమ్, జెరూసలాం పవిత్ర స్థలంగా రూపుదిద్దుకున్నట్లు చెప్పారు. అయితే క్రీస్తుపై నమ్మకం ఉంచడం ద్వారా నిత్య జీవనంలో నిత్య ఆనందం పొందవచ్చని ప్రజల నమ్మకం, భావనగా ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు రూబెన్, బాపురెడ్డి, ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మైనార్టీ సెల్ జిల్లా నేత సమీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, నేతలు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, రమేష్ గౌడ్, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఎంపీడీవో కార్యాలయంలో అందచేయాలి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్లో అప్లై చేసుకున్న అభ్యర్థులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆన్లైన్ చేసుకున్న ప్రతి దరఖాస్తు అభ్యర్థులు మాన్యువల్ ఫారం ను ఈనెల 22 వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందజేయవలసిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.చంద్రశేఖర్, మండల పంచాయతీ అధికారి ఆర్ లింగప్ప తెలిపారు.

## ఆహ్వాన పత్రిక అందుచేత



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర క్షేత్ర వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 21వ తేదీ సోమవారం నుండి ప్రారంభం కానుండగా, శనివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసా చార్యులు, కమిటీ సభ్యులు ఏడెల్లి శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నేతలు సమీర్, సురేష్ పాల్గొన్నారు.

## రాంపూర్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ అందజేసిన పూర్వ విద్యార్థి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** అరకొర వసతులతో నడుస్తున్న పాఠశాలలో పట్టుదలగా చదివిన ఒక విద్యార్థి, తను ప్రయోజకుడయిన తర్వాత తను చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక సాయం యాలనుకున్నాడు. రాంపూర్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థి జెల్ల శ్రీకాంత్ ఈ మధ్యనే ప్రభుత్వ ఉపాధ్యాయునిగా నియామకం అయ్యారు. అలా( యోజకుడైన జెల్ల లక్ష్మి యాద గౌడ్ కుమారుడు జెల్ల శ్రీకాంత్ వారి తల్లిదండ్రుల తరపున రాంపూర్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుకరించడం జరిగింది. అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి యాదగిరి హాజరై శ్రీకాంత్ గౌడ్ సేవాగుణాన్ని నియాడారు. గతంలో రాంపూర్ ఉన్నత పాఠశాలకు ప్రింటర్ బహూకరించిన ప్రవీణ్ ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాలకు అన్ని సౌకర్యాలు సమకూర్చే విషయంలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువత ముందుకు రావడం చాలా అభినందనీయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిపిసి చైర్మన్ ఇందిర, మాజీ సర్పంచ్ రజిత లక్ష్మణ్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ గౌస్ ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్ విద్యార్థుల తల్లిదండ్రులు లయ, రాజు, రాములు గ్రామ యువత స్వామి, ధర్మరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి రాకుండా నివారణ టీకాలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని ఎల్లాపూర్ లో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగిందని మండల పశు వైద్యాధికారి సౌజన్య రెడ్డి అన్నారు. శనివారం ఎల్లాపూర్ లో 223 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇచ్చామన్నారు. టీకా యొక్క రోగ నిరోధక శక్తి సామర్థ్యాన్ని పరీక్షించిన నిమిత్తం టీకా ఇవ్వడానికి ముందుగానే సీరం (రక్త నమూనా) ను సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సంగారెడ్డి సహాయ సంచాలకులు డాక్టర్ పవన్ కుమార్, మండల పశువైద్యాధికారి డాక్టర్ సౌజన్య రెడ్డి, డాక్టర్ ప్రవీణ్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్, ఎం.సతీష్ కుమార్, శివాజీ సురేష్, రాకేష్ భూపాల్ గౌడ్, సిబ్బంది యాదయ్య, గ్రామ రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

## నీట మునిగి వివాహిత మహిళ మృతి

**ప్రజాపక్షం/రామాయంపేట:** నీట మునిగి వివాహిత మహిళ మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం రామాయంపేట మున్సిపాలిటిలోని గొల్పర్తి గ్రామానికి చెందిన బొగ్గుల అమృత (40) శుక్రవారం సాయంత్రం బట్టలు ఉతకడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోగా ఆచూకి కోసం వెతుకగా శనివారం పాండ చెర్వులో మృతదేహం లభ్యమైందని మృతురాలు భర్త సిద్దరాములు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ బాల్‌రాజ్ తెలిపారు.

## సోషల్ మీడియాలో మాజీ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు

**ప్రజాపక్షం/రామాయంపేట:** మెదక్, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకర పదజాలం వాడుతూ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై రామాయంపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ బాల్‌రాజ్ కథనం ప్రకారం నార్సింగి మండలం జప్తి శివునూర్‌కు చెందిన మేకల నర్సింగరావు మాజీ ఎమ్మెల్యే హన్మంతరావుపై సోషల్‌మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టినందున కేసు నమోదు చేసి నోటిసులు జారీ చేయడం జరిగిందన్నారు. దాన్ని కొంతమంది వ్యక్తులు ఫేమస్ కావడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారు. అట్టి వాటిని నమ్మి ఎవరైన పోస్టులు పెట్టినా, ప్రచారాలు చేసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే సమావేశం





**పజాపక్షం/సదాశివపేట:** బిఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈ నెల 27వ తేదిన వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు సందర్భంగా సదాశివ పేట బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈ నెల 27వ తేదిన వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సదాశివపేట పట్టణ శివారులో సదాశివపేట మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలకు కేసీఆర్ బహిరంగ సభ గురించి దిశానిర్దేశం ఎమ్మెల్యే చేశారు. కేసిఆర్ బహిరంగ సభ సమయాన్ని వివరించి గ్రామ స్థాయిలో బిఆర్ఎస్ రజతోత్సవ సభలో వాల్ పోస్టర్లు అంటించాలని కోరారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యాచరణ దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఉద్యోగ విరమణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ హాజరై ప్రతి ఉద్యోగి పదవి విరమణ సహజమని అన్నారు. శనివారం నాడు స్థానిక పాఠశాలలో సిహెచ్. పద్మావతి నరసింహ శర్మ (స్కూల్ అసిస్టెంట్ తెలుగు) శివంపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ పదవి విరమణ అభినందనల సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ ముఖ్య అతిథి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లినప్పుడే మనకు గుర్తింపునిస్తాయని అన్నారు పదవి విరమణ పొందిన సిహెచ్ శ్రీ పద్మావతి నరసింహాశర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో సర్వీస్ లో విద్యార్థులను చదువుల్లో మంచి రాణించినప్పుడే మనం చేసిన సేవలు మనకు గుర్తింపునిస్తాయని అన్నారు ఎన్నో పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నప్పుడు నాకు సహకరించిన సహచర ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పదవి విరమ



ణతో నా జీవితం ధన్యమైందని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి బుచ్చా నాయక్ వివిధ పాఠశాలలకు చెందిన బాలచంద్రం, యాదగిరి, సురేందర్, విజయలక్ష్మి, వేణుగోపాల్, మోహన్ రావు, చావా రవి, సునంద, వామన శర్మ, పిటి రమేష్, ఉపాధ్యాయులు బంధుమిత్రులు ఉన్నారు.

## భూభారతితో రైతులకు సత్వర న్యాయం

**పజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** పుల్కల్ మండలకేంద్రంలో శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక భూ భారతి 2025 చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భూభారతి పై రెవెన్యూ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 14 డాక్టర్ బి. అంబెద్కర్ జయంతి రోజున నూతన భూ చట్టానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూ భారతి భూ సమస్యలు త్వరిత గతిన సులభంగా పరిష్కరించబడతాయన్నారు. భూభారతి చట్టాన్ని ఇతర రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను పరిశీలించి దాదాపు రెండు సంవత్సరాలుగా చాలా మంది మేధావులు ,రైతులు, రైతు సంఘాల నాయకులను సంప్రదించిన అనంతరం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టారన్నారు. భూ భారతిలో చాలా సులభతరంగా రైతు సమ



స్యల్ని పరిష్కరించవచ్చునన్నారు. రికార్డులో పేరు మార్పు, నూతన పౌతి లాంటివి 30 రోజుల్లో పరిష్కారం అవుతాయన్నారు. రైతులకు భూ భారతి చట్టంపై ఏలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేయాలని రెవెన్యూ అదికారునలు ఆదేశించారు. అనంతరం పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదిని ,స్టోర్ రూమ్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, రైతు సంఘం నాయకులు ,రైతులు రెవెన్యూ అధికారులు వ్యవసాయాధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకట్టరోడ్డు నిర్మాణానికి కృషి చేస్తా

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేట పెద్దచెరువు కట్ట రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అన్నారు. శనివారం పెద్దచెరువు కట్టపై నుంచి దాదాపు 8గ్రామాలకు లింకుగా ఉన్న ఈ కట్టను మరమ్మత్తులు చేసేందుకు మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా దాదాపు రూ. 2లక్షల సొంత ఖర్చులతో ముందుకు వచ్చి మరమ్మత్తు పనులను ప్రారంభించారు.



ప్రజల కోరిక మేరకు తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రోడ్డు పనులను వేయించిన మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తాను పరిసర గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బొగ్గుల యాదగిరి, ఉపసర్పంచ్ పద్మవెంకటేశ్, లక్ష్మి నర్సయ్య, పోచాగౌడ్, గోవింద్‌నాయక్, కొండల్, రామాగౌడ్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డిలో జరిగిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంఫిణి కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనరసింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి 15నెలల కాలం కావస్తుందన్నారు. 15 నెలల కాలంలో ఎన్నో రకాల సంక్షేమ అభివృద్ది కార్యక్రమాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు ఏం చేయాలో అన్ని చేస్తున్నామని మంత్రి తెలిపారు. అయినా వాటిని చెప్పుకోవడం లేదన్నారు. అత్యంత వెనుకబడిన వారిని ఆదుకోవడం సమాజిక న్యాయం చేయడం ద్వారా వర్గీకరణ ఫలాలు అందరికి అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకు రాజకీయాలకు అతీతంగా గ్రామాలలోనిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో ఇందిరమ్మ, ఇండ్లు , మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి సరేష్ షెట్కర్ టీజీఐఐసి నిర్మల జగ్గారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంబందిత శాఖల అదికారులు ప్రజా ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.
అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డిలో నిర్వహించిన కళ్యాణ లక్షి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరయ్యారు. కొండాపూర్ మండల పరిధిలోని 19 గ్రామాలకు గాను కళ్యాణ లక్ష్మి (40) ,షాదీ ముబారక్ (14) ఒకొక్క కుటుంబానికి రూ. 1,00,116లు పంఫిణి చేసారు. మొత్తం రూ. 54,06,264లు విలువ గల చెక్కులను టీజీఐఐసి చైర్పర్సన్ నిర్మళ రెడ్డి సంగారెడ్డి చింతా ప్రభాకర్,ఎపి సురేష్ శేట్కర్ లతో కలసి మంత్రి లబ్దిదారులకు చెక్కులను అందజేసారు.టీజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మళ జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేద బడుగు ,బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టి పథకాల వలన మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ రవీందర్ రెడ్డి,కొండాపూర్ తహసీల్దార్ బి .అశోక్, ఎంపిడిఓ శ్రీనివాస్,ఆత్మ కమిటి చైర్మేన వైచైర్మేన్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి,నర్సింహ రెడ్డి, బీఆర్ఎస్ మండల అద్యక్షులు విఠల్, గోవర్దన్ రెడ్డి కొండాపూర్ మండల బిఆర్ ఎస్ నాయకులు,కాంగ్రెస్‌నాయకులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## రేగోడులో వైభవంగా వినాయక ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/రేగోడు:** మండల పరిదిలోని శనివారం వెంకటాపూర్ చౌరస్తా వద్ద శ్రీ వరదాలక్ష్మి రైస్ మిల్ ప్రాంగణంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో గణష్ ఆలయంలోని ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఉద్గిర్ పీఠాధిపతి బ్రహ్మ శ్రీ గణష్ బోట్వే ప్రత్యేక పూజలు హోమము నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు రైకోడ్ పిఎస్ ఎస్ మెంబర్ మున్నూర్ కిషన్ జెడ్పిటిసి యాదగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు దిగంబరావు రాజేందర్ పాటిల్ సంగమేశ్వర్ పీరానాయక్ అల్లాదుర్గ్ కాంగ్రెస్ సినియర్ నాయకుడు జోగినాథ్ గౌడ్ నందకుమార్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జహిరాబాద్‌లో రన్‌ఫర్ జీసస్ భారీ ర్యాలీ



**పజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:** ఈస్టర్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం జహిరాబాద్ పట్టణంలో క్రిష్టయన్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో రన్ ఫర్ జీసెస్ శాంత యుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మాజీ మంత్రి చంద్రశేఖర్ ,క్రైస్తవులు, పాస్టర్లు, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పండుగ పర్వదినాలను మంచి వాతావరణంలో శాంతియుతంగా సోదరబావంతో కలిగి ఉండి జరుపుకోవాలని కోరారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు కృషి చేసినప్పుడే మంచి సమాజం ఏర్పడుతుదన్నారు. అనంతరం రన్‌ఫర్ జీసస్ శాంతి యుత ర్యాలీ ఎంఆర్‌హెచ్ ఎస్ మైదానం నుంచి జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా కొనసాగింది. ఈ ర్యాలీలో క్రైస్తవులు ప్రత్యేకమైన టీషర్టులు ,ధరించి క్రీస్తు కీర్తనలు పాడుతూ క్రిస్తు జననం, మరణం, పునరుద్ధరణ, వంటి అంశాలపై కీర్తన రూపంలో తెలుపుతూ ఎంతో సంతోషంగా ర్యాలీ నిర్వహించారు.

# కస్తూర్బా హాస్టల్ సందర్శించిన ఎంఇఒ



**ప్రజాపక్షం/ముత్తారం :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను శనివారం ఎంఈఓ హరి ప్రసాద్ సందర్శించారు.ప్రభుత్వ పాఠశాలలో ఆర్థిక సంవత్సరంలో ఆన్లైన్ లో నమో దు చేసిన పాఠశాలలో మెయింటెనెన్స్ తరగతి గదులు అదేవిధంగా అటెండెన్స్ విద్యార్థుల సంఖ్య తీసుకున్న వివిధ రకాలైన పనుల గురించి ఆన్లైన్ చేసిన విధంగా ఉందా లేకపోతే ఏమైనా తప్పులు దొర్లాయ అనే అంశాలపై డైట్ కాలేజ్ కి సంబంధించిన బిఈడి విద్యార్థులచే థర్డ్ పార్టీ వెరిఫికేషన్ చేసి జిల్లాకు నివేదిక ఇవ్వనున్న యుడైస్ వెరిఫికేషన్ చేశారు. అనంతరం స్టూడెంట్ పిల్లలతో కలిసి పాఠశాలలో భోజనం చేయడం జరిగింది. అదేవిధంగా పిల్లలకు ఇంగ్లీష్, మ్యాథ్స్ స్కిల్స్(నైపుణ్యం) ఏ విధంగా డెవలప్ చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న తోపాటు అధ్యాప కులు ఉన్నారు.

# స్వశక్తి మహిళలకు స్కూల్ యూనిఫామ్ క్లాత్ అందజేత



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల యూనిఫాం తయారీ(బట్టలు కుట్టేందుకు) స్వశక్తి సంఘాలకు చెందిన లేడీస్ టైలర్ వారికి శనివారం ముత్తారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం వద్ద యూనిఫామ్ సంబంధించిన క్లాత్ ను అందజేశారు. ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు జూన్ 12 తారీకున పాఠశాలలు పున ప్రారంభించే సమయానికి ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల బట్టల యూనిఫాంలు అందించడమే లక్ష్యంగా మహిళలు బట్టలు కుట్టి విద్యార్థులకు ఇవ్వనున్నారు. ఈ సంవత్సరం పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కచ్చితమైన కొలతలతోనే యూనిఫాం అందించాలని,ప్రతి విద్యార్థి కొలతల ప్రకారమే బట్టలు కుట్టి ఇవ్వాలని లేడీస్ టైలర్ వారికి ఎంఈఓ తెలిపినట్లు తెలిసింది.

# కార్పొరేట్ కళాశాల స్కీమ్ కింద ఆన్‌లైన్ నమోదు

ఏప్రిల్ 30 లోపు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేయాలి

- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** 2025–26 సంవత్సరానికి రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాల స్కీం క్రింద నమోదు చేసుకొనుటకు జూనియర్ కళాశాలలు ఆన్ లైన్ లో ఏప్రిల్ 30 లోపు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.2025–26 విద్యా సంవత్సరమునకు కార్పోరేట్ జూనియర్ కళాశాలల స్కీం క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించుటకు గాను, పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనముగా ఎంపిక చేయుటకు రెసిడెన్సియల్ వసతి కలిగిన, విద్యా బోధన లో ఉన్నత ప్రమాణాలు కలిగి, కాంపిటెటివ్ పరిక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణతా శాతము కల్గినటువంటి జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల యొక్క 5 సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటుగా ఈపాస్ వెబ్ సైట్ (https://telanganaepass.cgg.gov.in) ద్వారా తమ కళాశాలల యొక్క ఈపాస్ యూజర్ ఐడి, పాస్ వర్డ్ తో లాగిన్ అయి ఏప్రిల్ 30 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సదరు కళాశాలలు ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకున్న తరువాత తమ దరఖాస్తులకు కళాశాల యొక్క బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అనుబంధ ధృవీకరణ పత్రం, భవనము, హాస్టల్ వసతి వివరాలు, క్లాసు రూమ్స్ , డార్మిటరీ వివరాలు, అకాడమిక్ రికార్డు, (ఇంటర్మీడియట్ రిజల్ట్ లో కళాశాల ఉత్తీర్ణతా 90 శాతం, మొదటి శ్రేణిలో 50 శాతం ఉత్తీర్ణతా కలిగి ఉండాలి), ఐ.ఐ.టి/జె.ఇ.ఇ./ఎ.ఇ.ఇ.ఇ.ఇ/యం.సెట్ కాంపిటేటివ్ పరీక్షలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టి వివరాలు ( సీనియారిటి వివరాలు), కళాశాల యొక్క ల్యాబ్ , లైబ్రరీ వివరాలను జతచేసి మే 1 సాయంత్రం 5 గంటల లోగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.ఎంపిక కాబడిన కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు, ప్రతి విద్యార్థికి పాకెట్ మనీ క్రింద 3 వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల

# సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేయాలి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ కోరారు. శనివారం గోదావరిఖని క్యాంపు కార్యాలయంలో అంతర్గాం, పాలకుర్తి మండలాల పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. సన్న బియ్యం పంపిణీ గురించి ప్రజలకు అవగాహనకల్పించాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, వా



టిని తన దృష్టికి తీసుకవచ్చి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. అంతర్గాం, పాలకుర్తి మండలాల అధ్యక్షులు పెంద్రు హన్మాన్‌రెడ్డి, ముక్కెర శ్రీనివాస్, సీనియర్

# బిఆర్‌ఎస్ నిర్లక్ష్యం వల్లే 'ఎల్లంపల్లి' నీటికి నోచుకోలేదు!



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్ వద్ద ఎల్లంపల్లిరామగుండం ఎత్తిపోతల పథకా న్ని సకాలంలో పూర్తి చేయకపోవడం వల్లనే ఇక్కడి రైతాంగం సాగునీటికి నోచుకోలేదని, ఈ నిర్లక్ష్యం బిఆర్ఎస్ పాలకులదేనని రామగుండం ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం అన్నారు. శనివారం అంతర్గాం మండల కేంద్రంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ, తాము ఎత్తిపోతలు పూర్తి చేయడం వల్లనే నేడు నీరు అందుతుందని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చెప్పడం సిగ్గుచేటన్నారు. స్థానిక పంట పొలాలకు ఎల్లంపల్లి నీటిని ఇవ్వాలని గతంలో కాంగ్రెస్ నాయకుడిగా మక్కన్‌సింగ్ పాదయాత్ర చేపట్టారని, ఎమ్మెల్యేగా గెలిచాక ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి నేడు నీరు అందిస్తున్నారన్నారు. అత్యవసరంగా 9 రోజుల్లో సబ్ స్టేషన్ నిర్మించి విద్యుత్తు సరఫరా అందేలా చేశారని, గుత్తేదారుకు రావాల్సిన బకాయి డబ్బులు ఇప్పించారని ఈ పనులను ఎమ్మెల్యేగా ఉన్నపుడు చందర్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైతులు, ప్రజలను తప్పుదోవ పట్టించే పనులను మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ మద్ది తిరుపతిగౌడ్, నాయకులు ఆవుల గోపాల్‌యాదవ్, సంకటి సుధాకర్, తమ్మనవేణి కొమురయ్య, పూదరి సత్తయ్యగౌడ్, జూల లింగయ్య, జి.నాగరాజు, ఒల్లెపు స్వామి, బరుపటి శ్రీనివాస్, బోడకుంట సంతోష్, మేడి ఓదేలు పాల్గొన్నారు.

# సింగరేణి స్కూల్‌లో సి.బి.ఎస్.ఇ. బోధనకు అనుమతి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖనిలోని రామగుండం2 ఏరియా సెక్టార్3 సింగరేణి హైస్కూల్‌లో సి.బి.ఎస్.ఈ. బోధనకు అనుమతి మంజూరైంది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారు అనుమతికి సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని జారీ చేసినట్లు సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ తెలిపారు. ఈ ఏడాది నుంచి 1 నుంచి 8వ తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు. సింగరేణి విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశ్యంతో ఏడాది క్రితం సంస్థ ఛైర్మన్ బలరామ్ సి.బి.ఎస్.ఈ. వారిని సంప్రదించారు. బోధనకు అవసరమైన తరగతి గదులతోపాటు ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, అన్ని సౌకర్యాలు, వసతులు ఉన్నాయని, తగిన అర్హత గల బోధనా సిబ్బంది ఉన్నారని, సింగరేణి కార్మికుల పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను అందించాలని కోరారు.



# ఏప్రిల్ 24న జాబ్ మేళా నిర్వహణ

జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని నిరుద్యోగ యువ కులకు శ్రీరామ లైఫ్ ఇన్సూ రెన్స్ కార్పొరేట్ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రి ల్ 24న గురువారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ లిమిటెడ్ పెద్దపల్లి లో సంస్థలో 12 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టు లకు ( పురుషులు , స్త్రీలు), ఏదైనా డిగ్రీ లేదా ఎంబిఏ ఉత్తీర్ణత సా ధించిన వారు అర్హులని, వీరి వయస్సు 25, 30 లోపు, ఉండా ల ని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 24 న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో Room No. 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9652953759, 8985336947, నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# తప్పుడు దస్తావేజిలు సమర్పించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు

పెద్దపల్లి తహసిల్దార్ డి.రాజయ్య

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తప్పుడు దస్తావేజిలు సమర్పించిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని పెద్దపల్లి తహసిల్దార్ డి.రాజయ్య శుక్రవారం తెలిపారు.పెద్దపల్లి భూంనగర్‌లోని సర్వే నెంబర్ 694 లో ఉన్న 309 చదరపు గజాల భూమి ఠాకూర్ శంకర్ సింగ్ 2009 లో కొనుగోలు చేశారని, ఆయన మరణం తర్వాత కూతురు ఠాకూర్ మధుమిత, తల్లి ఠాకూర్ శ్యామల తాము మాత్రమే హక్కుదారులమని తప్పుడు పత్రాలు చూపించి, కుమారుడు ఠాకూర్ అభిలాష్ ఉన్నట్లు మరిచి రిలిజ్ రైట్స్ డీడ్ పొందారని తెలిపారు. ఠాకూర్ శంకర్ సింగ్ కుమారుడు ఠాకూర్ అభిలాష్ సైతం అప్పటి కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కిషోర్ బాబుతో కుమ్మక్కై అతని తల్లి శ్యామల చనిపోయినట్లుగా తప్పుడు డెత్ సర్టిఫికెట్ ను సృష్టించి సదరు భూమిని ఠాకూర్ సాయి సంతోష్ కు పెద్దపల్లి సబ్ రిజిస్టర్ ను తప్పుదోవ పట్టిస్తూ విక్రయించారని అన్నారు.ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించినందుకు గాను ఠాకూర్ శంకర్ సింగ్ కుమార్తె ఠాకూర్ మధుమిత ఏ1, భార్య ఠాకూర్ శ్యామల ఏ2, కుమారుడు ఠాకూర్ అభిలాష్ ఏ3, ఠాకూర్ సాయి సంతోష్ ఏ4, ప్రస్తుతం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న కిషోర్ బాబు ఏ5 గా పోలీసులు ఐపిసి 420,409,464,467 సెక్షన్ల కింద ఎఫైర్ నమోదు చేయడం జరిగిందని పెద్దపల్లి తహసిల్దార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉద్యమకారులకిచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 2001 నుండి 2014 వరకు గల్లి నుండి ఢిల్లీ వరకు అనేక పోరాటాలు చేసిన ఉద్యమకారులకిచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ముత్తారం తాసిల్దార్ మధుసూదన్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఐలయ్య యాదవ్, మండల అధ్యక్షులు బండారి సుధాకర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఐలయ్య యాదవ్, మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రతీ ఉద్యమకారునికి జిల్లా కేంద్రంలో 250గజాల ఇంటిస్థలం, పెన్షన్, బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తదితర హామీలను అమలు చేయాలన్నారు. మల్యాల శంకర్, ఇందారపు లక్ష్మి , తూటి లక్ష్మ ణ్ తో పాటు తదితరులు ఉన్నారు.